


HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శనివారం 13-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# మధ్యాహ్న భోజనం వికటించి

# 44 మంది విద్యార్థులకు అస్వస్థత

### మధ్యాహ్న భోజనం చేసిన గంట తర్వాత కడుపు నొప్పితో బాధపడ్డ విద్యార్థులు

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో గల చందానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం భోజనం వికటించి సుమారు 44మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.పాఠశాలలో మొత్తం 107 మంది విద్యార్థులు ఉండగా అందులో 44 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో విద్యార్థుల తలిదండ్రులు పిల్లలు ఇంకా ఇంటికి రాకపోవడంతో సాయంత్రం 5 గంటల సమయంలో పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయులను అడుగగా వారికి ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానాకు తరలించినట్లు తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు ఇంత జరిగినా కనీసం సమాచారం ఇవ్వలేనందున ఉపాధ్యాయులపై మండిపడ్డారు.



2లో

# బీసీ హక్కుల కోసం పోరాడుదాం

- కచ్చితంగా బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతాం
- ప్రాణత్యాగాలు, ఆత్మ త్యాగాలు చేసే అవసరం లేదు
- మంచిర్యాల జిల్లా బీసీ విద్యార్థి జేఏసీ




2లో

# రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

- పంచాయతి రాజ్, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- అన్ని పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉండాలి : కలెక్టర్ రాహుల్ శర్మ
- వెబ్ క్యాస్టింగ్ లేని చోట మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు

3లో







# సర్పంచ్ అభ్యర్థులకు.. క్రాస్ ఓటింగ్ ఎఫెక్ట్..?

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ డిసెంబర్ 12 న్యూస్:** కమాన్ పూర్ మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీలు కలవు ఇందులో పలు గ్రామపంచాయతీలో క్రాస్ ఓటింగ్ జరగడం వల్ల వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటమిగా మారినట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. ఇందులో జూలపల్లి, గుండారం లాంటి గ్రామ పంచాయతీలతో పాటు పలు గ్రామ పంచాయతీల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని ప్రచారం సాగుతుంది. దీనివల్లనే వార్డు సభ్యులు గెలిచారని.. సర్పంచ్ అభ్యర్థులు ఓడిపోయారానే ప్రచారం సాగుతుంది. బలమైన సర్పంచ్ అభ్యర్థులు.. బలమైన ఓటింగ్.. అంతకు మించి బలమైన రాజకీయ పార్టీల నాయకులు, ఉన్నప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేని పరిస్థితి ఓ రాజకీయ పార్టీ కి నెలకుంది. అంతర్మధనంలో కమాన్ పూర్ గెలుపు పై కూడా ఆ రాజకీయ పార్టీ విశ్లేషణ చేసుకునే పరిస్థితి నెలకుంది. కమాన్ పూర్ కాంగ్రెస్ అభ్యర్థి కి బలమైన పోటీ ఇచ్చి ఓటమి చెందిన బీజేపీ అభ్యర్థి మచ్చగిరి రాము కు మరియు అనవేని లక్ష్మీరాజమూలకురానున్న కాలంలో ఉజ్వలమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుందని, ఆ తదుపరి స్థానంలో ఉన్న అభర్థులకు ఉండే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

# బాలుడు అదృశ్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవతల గుట్ట ఫ్రైడ్ హిల్స్ కాలనీలో నివాసం ఉండే రషీద్ కుమారుడు మహమ్మద్ అద్నాన్ వయసు 14, బాలాపూర్ శివాజీ చౌక్ లోని సన్ గ్లేం స్కూల్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న బాలుడు ఈనెల 7న ఇంట్లో గొడవ పడి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో బాలుడి తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలుపుతూ, బాలుడి అచూకి ఎవరికైనా లభిస్తే బాలాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రకటనలో తెలియజేశారు.

# నూతనకల్ ఉప సర్పంచ్ గా నాగం సరిత సుదీర్ రెడ్డి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ గ్రామ ఉప సర్పంచ్ గా 11వ వార్డు మెంబర్ గా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగం సరిత సుదీర్ రెడ్డి ఎన్నికయ్యారు. గ్రామ పంచాయితిలో 14 వార్డులకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 8వార్డులను గెలుపొందటంతో ఉపసర్పంచ్ పదవి కూడ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సరిత సుదీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. పెదనెమిల గ్రామ ఉపసర్పంచిగా వల్లమల్ల నరేష్, దిర్శనపెల్లి ఉపసర్పంచిగా గంట నాగమణి ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్లు సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి, పాండవుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం వికటించి 44 మంది విద్యార్థులకు అస్వస్థత

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** ఇదిలా ఉండగా మధ్యాహ్న భోజనం సమయంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుమిత్రకు ఎలక్షన్ డ్యూటీ ఉండటంతో పాఠశాలకు రాలేకపోవడంతో తోటి ఉపాధ్యాయుల వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు లేకపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం అందిచలేకపోయామని ఎంఈఓ వెంకయ్య అన్నారు. విద్యార్థులను వెంటనే దవాఖానాకు తరలించడంతో ఎవరికి ప్రాణనష్టం జరుగలేదని చెప్పారు. పలువురి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గురించి వివరాలు అడుగగా పాయసం తిన్నప్పటి నుండి వాంతులు, కడుపు నొప్పి అయిందని, పాయసంలోనే ఏదైనా కలిసిందేమోనని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మధ్యాహ్న భోజనం తిన్న కొద్దిసేపటికే విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. అస్వస్థతకు గురైన 44 విద్యార్థుల్లో 6 ఆరుగురి పరిస్థితి కాస్త విషమంగా ఉండడంతో, వారిని వెంటనే నానక్ రామ్ గూడలోని రెయిన్ బో ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. మిగతా విద్యార్థులను కొండాపూర్ లో నీ డిస్ట్రిక్ట్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. భోజనం వికటించడం వల్లే పిల్లలకు ఫుడ్ పాయిజన్ అయ్యిందని వైద్యులు నిర్ధారించారు.

**రాష్ట్ర ఆహార కమిషన్ ఆగ్రహం తర్వాత కూడా మార్పు లేదు**

మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఇంతటి తీవ్రమైన ఘటన జరగడం ఇది తొలిసారి కాదు. ఇటీవలే రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమలాదేవి ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా వంటకాల నాణ్యత చూసి ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ద"అన్నం ఉడకలేదు, కూరలు ఇలాగే వండుతారా? ఇదే వంటలను మీ పిల్లలకు పెడతారా?" అంటూ ఆమె మధ్యాహ్న భోజన ఏజెన్సీపై తీవ్ర స్థాయిలో మండిపడిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు హెచ్చరించిన తర్వాత కూడా ఏజెన్సీ తీరులో ఎలాంటి మార్పు రాకపోవడం, తాజాగా శుక్రవారం నాడు ఆహారం వికటించి పిల్లలు అస్వస్థతకు గురికావడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాల సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్

**ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణ... పోలింగ్ ప్రక్రియ పై ఆరా..**



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 12 న్యూస్ :** రామగుండం కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మంథని మండలం గుంజపడుగు, నాగారం, చిల్లపల్లి, వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. ఓటింగ్ తరువాత, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి తరువాత కూడా ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగుతున్నదా అనే అంశంపై ప్రత్యక్షంగా ఆరా తీసిన కమిషనర్, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు అందించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సందర్భంలో ఓటర్లతో కూడా కమిషనర్ మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రత కోసం పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఓటర్లు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.

# బీసీ హక్కుల కోసం పోరాడుదాం

**మంచిర్యాల ,12,డిసెంబర్ క్రైమ్ మిర్రర్** బీసీ హక్కుల కోసం పోరాడుదామని, కచ్చితంగా బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామని దీని కోసం ఎవరు కూడా ప్రాణత్యాగాలు, ఆత్మ త్యాగాలను చేసే అవసరం లేదని మంచిర్యాల జిల్లా బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివేక వర్ధిని డిగ్రీ కళాశాలలో శుక్రవారం బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వాహకులు బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ ,బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ ,పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు తోట రాజేష్ పటేల్ లు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కేంద్ర ప్రభుత్వం బీసీల బిల్లును ప్రవేశపెట్టి,రాజ్యాంగం సవరణ ద్వారా 9 వ షెడ్యూల్ బీసీ రిజర్వేషన్లు చేర్చాలని, అది జరగని ఎడల ప్రతి పక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో ప్రవేట్ బిల్లుగా బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలన్నారు . ప్రభుత్వం విడుదల చేసే నోటిఫికేషన్లలో బీసీలకు 42 శాతం శాతం రిజర్వేషన్ల ప్రకారమే విడుదల చేయాలని, లేని పక్షంలో బీసీ మంత్రులు, ఎంపీ, ఏమ్మెల్యే, ఎంఎల్సీలు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని లేని పక్షంలో బీసీ విద్యార్థుగా,యువకులుగా వాళ్ల ఇండ్లను ముట్టడి చేసి నిరసనలకు దిగుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమనికి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేష్, బీసీ ఉద్యమ కారులు డా.. చుంచు రాజుకిరణ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్ర మోహన్ గౌడ్,రంగు రాజేశం,టిఆర్పి మహేష్ వర్మ, టి బి ఎస్ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగీరీ రాజేష్, సంచార జాతుల నాయకులు వైద్య భాస్కర్,జాతీయ బీసీ హక్కుల సంఘం అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,కార్మిక సంఘం నాయకులు పాషా, ఎమార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్, టి బి ఎస్ ఎఫ్ గౌరవ అధ్యక్షుడు వేముల కిరణ్, టివియువి జిల్లా కార్యదర్శి అంకం సాగర్,నిరుద్యోగ జేఏసీ మహేష్, బీసీ ఉద్యమ నాయకులు చిరంజీవి, దినకర్, దీపక్,శివ తేజ, సాయి కుమార్,శరత్ చంద్ర,కొండపాక శంకర్,తాళ్ల హరీష్ గౌడ్,నాగవల్లి వినోద్,మాటేటి నవీన్,సంఘం అజయ్,అశోక్ వేముల,వేల్పూరి మహేష్,సాయి గౌడ్,రైడిపెల్లి సాయికుమార్ , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ రాహుల్ శర్మ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి రెండవ దశ గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహణకు 13వ తేదీన పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 14వ తేదీన పోలింగ్, ఓట్లు లెక్కింపు తదితర అంశాలపై రెవెన్యూ, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్ తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ. కేంద్రాల్లో మెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి ఖచ్చితంగా మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓట్లు లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియచేయాలని, ఆలస్యానికి కారణాలు తెలియచేస్తూ ఎన్నికల సంఘానికి తెలియచేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు. రెండవ విడత పోలింగ్ జరిగే మండలాల అధికారులు, సిబ్బందితో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటి కపుడు సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువ గ్రామ పంచాయతీలు ఉన్న మండలాల్లో



గ్రామాల వారిగా 3 భాగాలుగా విభజించి ఇంచార్జీలను నియమించాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ లేని చోట మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, డీఈఓ రాజేందర్, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల ఎంపీడీఓలు, తహసిల్దారులు, ఎంపీఓలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

# రేపటి భావి భారత పౌరులు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**



ఏ అమావాస్యలో పుట్టారో కానీ
అడుగు అడుగున అవమానలే
పలకా బలపం పట్టే మాచిట్టి సేతులకు
అడుగు అడుగున కష్టాలే
కొందరికి కన్నవారు వుండి
కొందరికి ఎవరూ లేక
పనికి బానిస అయి
మసివారిన మోములో
మోదమంటే ఎరగనివారు
బడికి వెళ్లాల్సిన వయస్సులో
భుజాన సంచి వేసుకుని
కాగితాలు ఏరుకుంటున్నారు
తల్లిదండ్రులతో హోటల్లో
సంతోషంగా విందు ఆరగించు వయస్సులో
కప్పు సాసర్లు కడుగుతున్నారు
చీవాట్లు చీదరింపులు
దెబ్బలు వారికి ఇచ్చే సత్కారములు
తిని పడేసిన ఎంగిలి మెతుకులు
వారి విందు బోజనాలు
ఈ పాపం కన్నవారిది
ఈ శాపం మన అందరిది
రాయిని చులకన చేస్తే
తట్టు తాకి కింద పడుతాము
రాయిని సరిఅయిన మార్గంలో పెడితే
గొప్ప శిల్పంగా మారుతుంది
బాలకార్మికులను చులకన చేస్తే
గ్యాంగ్లీడర్ అవుతారు
బాలకార్మికులను అక్కునచేర్చుకుంటే
దేశానికే దిక్సూచి అవుతారు
బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం
బంగరు భవితకు బాటలు వేద్దాం

బాలలకు మంచిరోజులు రావాలని కోరుకుంటూ, రచన మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా అండగా ఉండి ఆశీర్వదించండి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా అండగా ఉండి సర్పంచ్ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని అన్నారు.శుక్రవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో బాగంగా సంగెం,వర్కట్ పల్లి, వలిగొండ గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకు ప్రచారం నిర్వహించారు.వలిగొండలో సర్పంచ్ అభ్యర్థి కుంభం వెంకటపాపి రెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాలలోని పేద ప్రజల అభివృద్ధిని విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ,దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదలకు సన్న బియ్యం పథకం, రేషన్ కార్డులు, 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు,సాగునీటి కాల్వల అభివృద్ధి ప్రవేశ పెట్టి అమలు చేస్తుందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ సభ్యులను గెలిపిస్తే అభివృద్ధి శూన్యం అని,గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామాలలోని పేద ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకటపాపి రెడ్డి, శ్రీరామ్ రెడ్డి,బద్దం సంజీవ రెడ్డి, బందారపు లింగ స్వామి,గంగాధారి రాములు,బొల్ల శ్రీనివాస్,బత్తిని సహదేవ,కంకల కిష్టయ్యా,కొండూరు భాస్కర్,కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసే ఈ వేముల రమణమ్మ ను గెలిపించాలి

**సిపిఎం జిల్లా నాయకులు, న్యాయవాది,మామిడి వెంకటరెడ్డి**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసేటువంటి కమ్యూనిస్టు పార్టీ సర్పంచ్ అభ్యర్థి వేముల రమణమ్మ చంద్రయ్య ను పులిగిల్ల గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఓట్లు వేసి గెలిపించుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు న్యాయవాది మామిడి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. వలిగొండ మండలంలోని పులిగిల్ల సర్పంచ్ వార్డ్ మెంబర్ అభ్యర్థులను, గెలిపించాలని ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ,ప్రజా సమస్యల పట్ల అవగాహన ప్రజా సమస్యల మీద పనిచేసిన అనుభవం కలిగిన అభ్యర్థులకు మనం వేసే ఓటు ఐదు సంవత్సరాలు గ్రామ భవిష్యత్తును నిర్ణయిస్తుందని గ్రామంలో ఉండి నిరంతరం ప్రజా సమస్యల మీద గ్రామ సమస్యల మీద పనిచేసే కమ్యూనిస్టులను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు వాకిటి వెంకటరెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు కల్లెం సుదర్శన్ రెడ్డి శాఖ కార్యదర్శి నరసింహ,వడ్డెమాను వెంకటయ్య,రంగారెడ్డి, వరికుప్పల మల్లేశం, వేముల నాగరాజు, వడ్డేమాన్ మధు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో పర్వేద సర్పంచ్ కి ఘనంగా సన్మాన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శుక్రవారం రోజు మధ్యాహ్నము పర్వేద మైనార్టీ కమిటీ అధ్యక్షులు జమీల్ ఆధ్వర్యంలో పర్వేద సర్పంచ్ కి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.





# అంబేద్కర్ విగ్రహానికి 20,000 విరాళం

**గార్లదిన్నె, డిసెంబర్ 12(క్రైమ్ మిర్రర్):** గార్లదిన్నె మండలం కనంపల్లి గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల మాజీ ఎమ్మెల్యే పద్మావతి రూ.20,000 విరాళాన్ని ప్రకటించారు.ఈ విరాళాన్ని విగ్రహ నిర్మాణ నిర్వాహకులకు వైఎస్ఆర్‌సీపీ యువ నాయకుడు ఆలూరు ఎర్రి స్వామి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.విరాళాన్ని అందించినందుకు ఆలూరు దంపతులకు కనంపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ గార్లదిన్నె మండలం నాయకుడు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ం

# ప్రభుత్వ పెన్షనర్ల హక్కులను రక్షించండి

- ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు.

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం ఖమ్మంలోని పెన్షనర్స్ భవన్ లో జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో శరత్ బాబు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల కనీస హక్కులను కూడా రక్షించడం లేదని ప్రభుత్వానికి ఎన్ని విన్నపాలు ఆందోళనలు ఉద్యమాలు చేసిన ప్రభుత్వ వైఖరిలో మార్పు లేవకపోవడం విచారకరమని అన్నారు. పెన్షనర్ల ఉద్యోగ విరమణ ప్రయోజనాలను ఇవ్వకుండా. ముఖ్య అవసరమైన ఆరోగ్య కార్డులను అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా ఇస్తామని ప్రకటించి కాలయాపన చేయటం ప్రభుత్వానికి తగదని అన్నారు. డిసెంబర్ 17న దేశవ్యాప్తంగా పెన్షనర్స్ డే జరుగుతుందని ఆ సందర్భంగా పెన్షనర్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెన్షనర్లకు జరుగుతున్న నష్టాలను సమస్యలను వివరణలతో కూడిన ఒకసారి ఫస్ట్ పేరాగ్రాఫ్ లో విజ్ఞాపన పత్రాలను పంపించనున్నట్లు తెలిపారు అని రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రధానమంత్రి కి కేంద్ర ఆర్థిక మంత్రికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలను పంపించినట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ ను వెంటనే పరిష్కరించాలని డిసెంబర్ 17న జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఎన్నికల ముందు ఇచ్చిన ఆ వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో జిల్లాలోని 14 మండల శాఖలు మరియు జిల్లా నాయకులు ఆర్ వెంకటనారాయణ ఎస్ పూర్ణచంద్రరావు సాంబశివరావు దుర్గాదేవి జనార్ధన్ లక్ష్మీపతిరావు ఖాజామైనుద్దీన్ జానయ్య ఉపేందర్ రావు సుగుణ రాజేంద్రన్ సి బాబురావు వి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసుకుందాం....

- ప్రజాసేవే నా ఆశయం నన్ను ఆశీర్వదించి దీవించండి
- నిజాయితీగా పని చేస్తా పేద ప్రజలకు అండగా ఉంటా
- గ్రామ అభివృద్ధి కావాలంటే ఆశీర్వదించండి
- గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి సమస్యలన్నీ పరిష్కరిస్తా
- ఉంగరం గుర్తుకే ఓటు వేయండి నన్ను గెలిపించండి
- జాన్ పహాడ్ దర్గా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కెళావత్ మధు నాయక్



**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** జాన్పహాడ్ దర్గా– కల్మేట్ తండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కెళావత్ మధు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చాలా వెనుకబడి ఉందని, యువత చదువుకున్న విద్యార్థులు ఆలోచించాలని అన్నారు. దర్గా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. రామాలయం కోసం 10 గుంటల భూమి ఇస్తాను.మంచినీటి కోసం కృష్ణానది నుండి పైపులైన్ ఏర్పాటుకు కృషి చేస్తాను.పశువుల దొడ్డి, గ్రంథాలయం నిర్మాణం కొరకు కృషి చేస్తాను.సిమెంట్ పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగకల్పనకు కృషి చేస్తాను.మన తండాలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రం, దవాఖానాను 30 పడకలకు పెంచడం కోసం కృషి చేస్తాను.గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చేయడానికి కృషి చేస్తాను.చదువుకున్న యువతకు శిక్షణ కార్యక్రమాలు, అంగన్వాడి సెంటర్, గ్రామంలోని అన్ని అభివృద్ధి



కార్యక్రమాలు చేస్తానని, గ్రామ కమిటీ ని ఎన్నుకొని ఆ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయడం. పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేయడం, గ్రామాభివృద్ధి లక్ష్యంగా తగు నిర్ణయాలు తీసుకొని, గ్రామం కోసం కృషి చేయడం లాంటి పనులు చేస్తానని తెలిపారు. నన్ను సర్పంచ్ అభ్యర్థి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని ఒక్కసారి అవకాశం ఇచ్చి మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా తన ఎన్నికల మేనిఫెస్టోను కరపత్రాల ద్వారా ప్రజలకు తెలిపారు.

# బాలాపూర్ పెద్ద చెరువు సుందరీకరణకు 2 కోట్ల నిధుల మంజూరు

- ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం బాధాకరం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జిహెచ్ఎంసి పరిధిలోని బాలాపూర్ గ్రామంలోని పెద్ద చెరువును మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గతంలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో 4కోట్లతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టగా, మిగిలిన సుందరీకరణ పనుల కోసం 2021లో గత ప్రభుత్వంలో నిధుల ప్రపోజల్‌కు అనుగుణంగా నేడు అదనంగా 2 కోట్లు 25 లక్షలు మంజూరు కావడం సంతోషకరమని ఎమ్మెల్యే తెలిపారు. హెచ్ఎండీఏ నిర్వహణలో చెరువు అత్యంత అందంగా మారి, చెరువులో డ్రైనేజీ నీరు కలవకుండా ప్రత్యేక ట్రంక్ లైన్, ఎస్‌టీపీ, చుట్టూ బండ్ ఏర్పాటు వంటి పనులకు ఖర్చు చేస్తారని, ఇప్పుడు చెట్లకు నీరు పెట్టకపోవడం, పచ్చగా ఉన్నటువంటి గడ్డి నీరు అందక ఎండిపోవడం, పరిశుభ్రత లేకపోవడం వల్ల చెరువు పరిసరాలు చెత్తతో నిండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉన్నప్పుడు రోజువారీగా ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేవారని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సరస్వతి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్



అధికారులు, స్థానిక నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజీ రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, తిమ్మని గిరేష్, గోపాల్ నాయక్, మున్నా, రితన్ రెడ్డి, పాండు, గిరి ముదిరాజ్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, కామేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మసీద్ లో ప్రత్యేక ప్రార్థన చేసిన

**సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పెద్ద మసీద్ లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి అనంతరం బుధవారం రోజున జరగబోయే స్థానిక సర్పంచ్ ఎలక్షన్లో అనునిత్యం నేను ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని మంచికి చెడుకు ముందుంటున్నానని సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి– లింగస్వామి క్రమ సంఖ్య 1 ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ముస్లిం సోదరులను ఓటు అభ్యర్థించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డ్ అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ప్రైవేటు హాస్పిటల్స్ కి మరియూ క్లినిక్ లకు అనుమతులు తప్పనిసరి : కలెక్టర్ రాహుల్ శర్మ

- ప్రైవేట్ హాస్పిటల్స్ కి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరి
- ప్రిస్క్రిప్షన్ క్యాపిటల్ లెటర్స్ తో రాయాలి : కలెక్టర్ రాహుల్ శర్మ
- నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు : కలెక్టర్ రాహుల్ శర్మ



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి:** జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతులు లేకుండా ఎలాంటి ప్రైవేటు ఆసుపత్రులు క్లినిక్ లు నిర్వహించరాదని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులను ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆస్పత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీలో కాంపో జిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యేలా పెద్ద అక్షరాల (క్యాపిటల్ లెటర్స్) తో రాయాలన్నారు. వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్, డీఎంహెచ్ఓ డా.మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలు సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

- ఆట వేడుకల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కాలర్షిప్ ల పంపిణీ




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి పరిధి జిల్లెలగూడ లోని చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో అమెరికా తెలుగు అసోసియేషన్ సామాజిక కార్యక్రమాలో భాగంగా పేద మరియు అర్హులైన విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీతో పాటు పాఠశాల మౌలిక సదుపాయాల విస్తరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఆట అధ్యక్షులు చల్ల జయంత్, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహారెడ్డి పాల్గొన్నారు. చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం సబిత ఇంద్రారెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఆట సభ్యులు పేర్కొని అర్హులైన విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఆట ప్రతినిధులు వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ ఎంతో అదృష్టవంతులని ఇదే ప్రాంతంలో జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ మరియు మన నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటుచేసి ఉన్నత విద్య అవకాశాలు కల్పించామని, మీరు బాగా చదివి మన ప్రాంతానికి, మన రాష్ట్రానికి, మన దేశానికి మంచి పేరు తేవాలని మనం అమెరికాకు వెళ్లడం కాదు అమెరికాలో ఉన్న వారిని మన దేశ అభివృద్ధికి తీసుకురాగల స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.

# శంకర్‌పల్లి మండలంలో ముగిసిన ఎన్నికల ప్రచారం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మండలంలో స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికల ప్రచారం నిన్న సాయంత్రంతో అధికారికంగా ముగిసింది. ప్రచారం ముగియడంతో వారం రోజులుగా గ్రామాల్లో కనిపించిన రాజకీయ జోష్ తగ్గి, ఇప్పుడు మొత్తం దృష్టి పోలింగ్ ఏర్పాట్లపై కేంద్రీకృతమైంది. ఈసారి ఎన్నికల్లో అధికార%-%ప్రతిపక్షాలు తమ గట్టి అభ్యర్థులను రంగంలోకి దించి ప్రచారాన్ని ఉధృతం చేశాయి. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగాలంటే అధికార అభ్యర్థులకే ఓటు అవసరమని, వేరే పార్టీకి ఓటేసి అభివృద్ధి కోరడం తగదని ఓటర్లను కోరగా, ప్రతిపక్షం ఆరు హామీల అమలు లోపాలు, రైతులకు యూరియా సమస్యలను ప్రస్తావించి కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించింది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండటంతో బీజేపీ అభ్యర్థులు కూడా బలమైన పోటీ ఇస్తున్నారు. ఇక యువత స్వతంత్ర అభ్యర్థులుగా పెద్ద సంఖ్యలో బరిలో దిగడం ఈసారి ప్రత్యేకతగా నిలిచింది. కొన్నిచోట్ల స్వతంత్రులు ప్రధాన పార్టీలకే సవాలు విసురుతున్నారు. అక్రమ మద్యం ప్రభావాన్ని అరికట్టేందుకు పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. చెక్‌పోస్టులు, వాహన తనిఖీలు, రాత్రి పహారాలు మరింత కట్టుదిట్టం చేశారు. మరోవైపు అధికారిక యంత్రాంగం పోలింగ్ రోజు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఈ నెల 14న జరగనున్న పోలింగ్‌తో శంకర్‌పల్లి మండలంలో ఎన్నికల ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంది.





# రెండో విడత ఎన్నికలకు ముందు మహాలింగాపురం, గాజులగూడెంలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికల నేపథ్యంలో రాజేంద్రనగర్ పోలీసు విభాగం క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలపై పర్యవేక్షణను కట్టుదిట్టం చేసింది. ఈ క్రమంలో రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్, ఏసీపీ రమణ గౌడ్, ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్ గౌడ్, డిఐ సమరం, ఎస్ఐ సురేష్‌లతో కూడిన పోలీసు బృందం మహాలింగాపురం, గాజులగూడెం గ్రామాలను సందర్శించింది. గ్రామాల్లోని పోలింగ్ లొకేషన్లు, సెన్సిటివ్ ఏరియాలు, అక్కడి ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. పోలింగ్ రోజు ఎటువంటి ఉద్రిక్తతలు లేదా అవాంఛనీయ చర్యలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులు సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో మద్యం, మత్తు పానీయాల పంపిణీని అరికట్టేందుకు కఠిన పర్యవేక్షణ, రాత్రి పహారాలు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓటర్లను ప్రభావితం చేసే అక్రమ ప్రయత్నాలను వెంటనే అడ్డుకోవాలని, నిఘా పెంచాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత, సిబ్బంది వ్యవస్థాపనలు, మార్గదర్శకాల అమలు వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. ప్రజలు స్వేచ్ఛగా, భయభ్రాంతులు లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించేందుకు పోలీసులు సమగ్ర ప్రణాళికతో పని చేస్తున్నారు. 14న జరగనున్న ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన డివిజన్ పేరు ను మార్చండి

- ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రాన్ని అందజేసిన పలువురు నాయకులు

**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే కమలా ప్రసన్న నగర్ డివిజన్ స్థానంలో ఆస్బెస్టాస్ కాలనీ , వెంకటేశ్వర్ నగర్ లేదా పాపి రెడ్డి నగర్ డివిజన్ గా ఏర్పాటు చేయాలని వివిధ కాలనీలకు చెందిన నేతలు, స్థానికులు పెద్ద ఎత్తున శుక్రవారం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసి వినతి పత్రాన్ని అందజేస్తూ విజ్ఞప్తి చేశారు. ఓట్ల శాతాన్ని, పేద, మధ్యతరగతి ప్రజలను, ఇతర విభాగాలను పరిగణములకు తీసుకొని ఈ మూడు బస్తీలలో ఏదో ఒక బస్తీని నూతనంగా చేపట్టబోయే డివిజన్ గా అవకాశం కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉట్ల చంద్ర రెడ్డి, హనుమాన్ నగర్ అధ్యక్షులు ఏం విటల్, ఆస్బెస్టాస్ కాలనీ కాలనీ అధ్యక్షులు నరేష్, ప్రగతి నగర్ వన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రగతి నగర్ టు ప్రధాన కార్యదర్శి విజయ్, హరి ప్రసాద్, హనుమంతరావు, నరసింహారావు, కె.వి.రాజు కనకా రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# అంతర్గాం మండలం లోనీ గ్రామాల్లో ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం



**ఎన్నికల శాంతి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 12 న్యూస్:** ఈ రోజు గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్గాం మండలంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ తో కలిసి ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాలను సందర్శించి ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు గ్రామ పెద్దలు, పోటీ అభ్యర్థులు ఎన్నికల సమయంలో పాటించాల్సిన చేయవలసిన పనులు %డ% చేయకూడని పనుల గురించి వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా మర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకుగాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా స్పష్టమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అంతర్గా%శీ% ఏస్సై వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలోని 3 ముక్కలా?

**విడదీయకుండా ఉండేలా జిహెచ్ఎంసి అధికారులు పునరాలోచన చేయాలి**

**జనసేన నాయకులు కొల్లా శంకర్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** పేద, మధ్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలోని కెపిహెచ్బి, బాలాజీనగర్, వసంత్ నగర్ అని మూడు ముక్కలు చేసి విడతీయడం సరికాదని జనసేన నాయకులు కొల్లా శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొల్లా శంకర్ మాట్లాడుతూ ఇప్పటికే వాటర్, డ్రేనేజ్, ట్రాపిక్, అక్రమ కట్టడాలు, ఇళ్ల మధ్య వైన్ షాపులు, హాస్టల్ వలన అంబులెన్స్ లు పోవడానికి దారి లేకుండా ఇబ్బందులతో వున్న ప్రజలకు మరొక ఇబ్బంది సృష్టిస్తున్నారని అన్నారు. ఒక గవర్నమెంట్ స్కూల్ లేక, 100 పడకల హాస్పిటల్ లేక, లైబ్రరీ లేక, అట స్థలము లేక ఇబంది పడుతున్న ప్రజలకు ముగ్గుర కార్పొరేటర్లతో మరోసమస్య గా మారుతుంది అని తెలిపారు. మోరీలు ఒక డివిజన్ లో పొంగితే మురికి నీరు వేరొక డివిజన్ లో పారడం ఇబ్బంది పడుతున్న ప్రజలు ఎవరి వద్దకు వెళ్ళాలి అని ఆయన ప్రశ్నించారు. కెపిహెచ్బి డివిజన్ ఈ డబ్ల్యూ ఎస్, ఎల్ఐసి, ఎం ఐ జి, హెచ్ ఐ జి లలో నివసించే ప్రజలను విడతీయకుండ అన్ని ఒకరి సారధ్యం ఉండేలా పునరాలోచన చేయాలని జిహెచ్ఎంసి అధికారులను జనసేన తరపున కోరుకుంటున్నామని అన్నారు.

# అభివృద్ధి పనుల నిధులు కొరకు జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ సతీష్ గౌడ్



**బాలానగర్, డిసెంబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతే నగర్ డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తీలో మౌలిక వసతుల కొరకు శుక్రవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కలిసి కోటి రూపాయల అంచనాల మేరకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందించారు. వెంటనే స్పందించిన కమిషనర్ ఈ చిన్న రెడ్డి కి వెంటనే అంచనాలు తయారుచేసి టెండర్ పెట్టమని ఆదేశించారు.

# ఈశ్వర చారి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం

**కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కులు అందజేసిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేదంటూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ లో నివాసం ఉండే ఈశ్వర చారి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ శుక్రవారం టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈశ్వర చారి నివాసానికి వెళ్లి రూ. ఐదు లక్షల చెక్కులు కుటుంబ సభ్యులకు అందజేశారు. మీకు ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు వారు హామీ ఇచ్చారు.

# బీసీల 42% రిజర్వేషన్లు పెంచుతూపార్లమెంట్ సమావేశాలలో ఆమోదించాలి

**చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించిన కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** జనాభా ధమాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42% పెంచాలనే డిమాండుతో ఈ నెల 15 వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా న్యూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెళ్లనున్న బిసీ మహిళా సంక్షేమ సంఘం సభ్యులకు శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలుపుతూ వారి చేతులమీదుగా చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బిసీ రిజర్వేషన్లు 42% పెంచుతూ తెలంగాణ అసెంబ్లీ లో చేసిన చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశాలలోనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. బిసీలందరు అధిక సంఖ్యలో పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, శ్యామల, రాజేశ్వరి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

